ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 67 | శనివారం 6 డిసెంబర్ 2025 | పేజీలు -10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715


### ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడమే..!

# షైనింగ్ స్టార్స్

- వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ
- లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు

**పార్వతీపురం, డిసెంబర్ 5 :** చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో

మిగతా 2లో




# గురువే మన దైవం

- మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ..
- చదువుకు మీడియం అడ్డంకి కాదు..
- లక్ష మెదళ్లను కదిలించే శక్తి చదువుకుంది..
- పేరెంట్స్ సమావేశాల ఏర్పాటుపై లోకేష్ ఆలోచన అద్భుతం..
- గతంలో స్కూళ్లకు స్థలాలు ఇచ్చేవాళ్లు ఇప్పుడు అలా లేదు..
- చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్..



**పల్నాడు, డిసెంబర్ 5 :** గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు.

(మిగతా 2లో)

## అమరావతిది
# అంతులేని కథ

- పోలవరంది ముగింపు లేని కథ..
- దయాఫ్రాం విషయంలో వెయ్యికోట్లు నష్టం..
- మాజీ సిఎం జగన్‌ని విమర్శించేందుకు సినిమా సెట్లు..
- మాజీ మంత్రి అంబటి రాంబాబు..



**తాడేపల్లి, డిసెంబర్ 5 :** పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని.. దాన్ని బ్యారేజికే పరిమితం చేశారంటూ వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 41 మీటర్లకే పూర్తి చేస్తుంటే కూటమి నేతలు ఏం చేస్తున్నారు? అంటూ నిలదీశారు. ఇప్పుడు చంద్రబాబు, వారి కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రాలకి పళ్లు తోముతున్నారా? అని మండిపడ్డారు."అమరావతిది అంతులేని కథ.. పోలవరంది ముగింపు లేని కథగా మార్చారు. పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంలాగా వాడుకుంటున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని ఉంది. కానీ డబ్బులు కొట్టేయటానికి ఆ ప్రాజెక్టును ఏపీకి బదలాయించుకున్నారు. కాఫర్ డ్యాం కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారు. అది కొట్టుకు పోవటంతో వెయ్యి కోట్ల నష్టం జరిగింది. స్పిల్ వే నిర్మిస్తే డబ్బులు రావని దాన్ని వదిలేశారు. జగన్ హయాంలోనే స్పిల్ వే, కాఫర్ డ్యాంల నిర్మాణాలు పూర్తి చేశారు. 2013-14 రేట్ల ప్రకారం పోలవరం కడతానని చంద్రబాబు చెప్పారు. కానీ అది పూర్తి కాదని జగన్ కేంద్రంతో మాట్లాడి 2017-18 ధరల ప్రకారం నిర్మాణానికి అంగీకరించేలా చేశారు..తొలిదశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు ఎన్నికలకు

(మిగతా 2లో)

## గ్లోబల్ సమ్మిట్‌కు ఏపి సిఎం కు ఆహ్వానం



2లో

# భారత్ - రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దౌత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం..
- పుతిన్ ప్రభుత్వానికి భారత్‌పై విశ్వాసం
- భారత్-రష్యా మధ్య ఇంధనభద్రత బలమైంది
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ


**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 5 :** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శు క్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని

(మిగతా 2లో)



# భారత్‌తో బంధం బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం..
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం..
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు..
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం..
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం..
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం..
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్...



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 5 :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని

(మిగతా 2లో)

## తిరుపతి కేంద్రంగా
# బాలాజీ రైల్వే డివిజన్

- తిరుపతి ద్వారా రైల్వే శాఖకు ప్రతి ఏటా రూ 250 కోట్ల ఆదాయం..
- తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటుకై పెరుగుతున్న డిమాండ్..
- బాలాజీ రైల్వే డివిజన్ పై సానుకూల ప్రకటన దిశగా కసరత్తు...
- రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు రైల్వేశాఖా మంత్రికి విన్నపం...



**తిరుపతి, డిసెంబర్ 5 :** తిరుపతి కేంద్రంగా రైల్వే శాఖ కీలక నిర్ణయం పరిశీలిస్తోంది. దేశంలోనే అత్యంత రద్దీ పుణ్య క్షేత్రాలలో తిరుపతి ఒకటి. ప్రతి ఏటా రూ.250 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న మూడో స్టేషన్‌గా ఈ ప్రాంతం నిలిచింది. నిత్యం లక్షలాది మంది ప్రయాణీకులు.. పెద్ద సంఖ్యలో రైళ్లు తిరుపతికి రాకపోకలు సాగిస్తాయి. తిరుపతి కేంద్రం గా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు పైన రైల్వే మంత్రిత్వ శాఖ వద్ద ప్రతిపాదనల పైన సానుకూల ప్రకటన దిశగా కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.తిరుపతి కేంద్రంగా కొత్తగా బాలాజీ రైల్వే డివిజన్ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. అవసరాల దృష్ట్యా దీనిని తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా డివిజన్ సాధన సమితి సభ్యులు రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలోనే అత్యంత రద్దీ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉన్న తిరుపతికి ప్రతి ఏటా రూ.250 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిధి ఇక్కడ ప్రధాన సమస్యగా మారింది. దీని కారణంగా ఈ ప్రాంత రైల్వే అవసరాలు తీర్చడంలో చాలా చిక్కులు ఎదురవుతున్నాయి. రైల్వే

(మిగతా 2లో)

# షైనింగ్ స్టార్స్



(మొదటి పేజీ (తరువాయి)

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళు తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# భారత్ - రష్యాల శాంతి మార్గం



(మొదటి పేజీ (తరువాయి)

మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# పవన్ అభిమానిని.. ప్రత్తిపాటి

**పల్నాడు, డిసెంబర్ 5 :**

చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో శారదా జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విద్యా, అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో యువత కోసం కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తామని, యువత కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే, ఐఏఎస్ కృష్ణతేజ చిలకలూరిపేటలో కోట్ల రూపాయల విలువైన స్థలాలను ప్రభుత్వానికి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి మాట్లాడిన పత్తిపాటి పుల్లారావు.. 'నేను పవన్ కల్యాణ్ అభిమాని అన్నారు.. అయితే, అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాన ని పేర్కొన్నారు.. మరోవైపు పవన్ కల్యాణ్‌తో సినిమా తీయాలని భావించాను, అడిగిన వెంటనే అవకాశం లభించింది అని తెలిపారు పత్తిపాటి పుల్లారావు.. ఒక,



తల్లిదండ్రులు పిల్లల చదువుపై కూడా తాము మీటింగ్ ద్వారా అవగాహన పొందవచ్చని పేర్కొన్నారు.. ఈ సమావేశం ద్వారా చిలకలూరిపేటలో విద్యా రంగం, యువత అభివృద్ధి, ప్రభుత్వ చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందింది అన్నారు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు..

# గురువే మన దైవం



(మొదటి పేజీ (తరువాయి)

గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# భారత్‌తో బంధం బలోపేతం

(మొదటి పేజీ (తరువాయి)

రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్-యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# అన్నీ ఫ్రీ అనే నిర్లక్ష్యం వీడాలి

## పిల్లలపట్ల అమ్మానాన్న బాధ్యత విస్మరిస్తే వారి భవిష్యత్తు అంధకారమే... ఆత్మీయ సమావేశంలో వక్తలు



**నల్లమాడ, డిసెంబర్ 5 :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నీ ఫ్రీగా అందుతున్నాయన్న నిర్లక్ష్యాన్ని వీడి పిల్లలపట్ల తల్లి దండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేక పోతే వారి భవిష్యత్తు అంధకారమేనని వక్తలు పేర్కొన్నా రు. శుక్రవారం శ్రీ సత్యసాయిజిల్లా నల్లమాడ లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రమావత్ భారతి, స్కూల్ కమిటీ ఛైర్ పర్సన్ లక్ష్మినరసమ్మ, ఎండీవో శ్రీనివాసులు హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు, పలువురు వక్తలు మాట్లాడుతూ ఏదైనా చిన్నపని చేసేటప్పుడు దాన్ని వందసార్లు గమనించే పెద్దలు పిల్లల చదువుపట్ల కూడా అదేవిధంగా బాధ్యతగా వ్యవహిరించాలన్నారు. ఇంటి వద్దనుంచి పాఠశాలకు వస్తున్న తమ పిల్లలు స్కూల్‌కి వచ్చారా, లేదా అని ఆరాతీయాలన్నారు. బాలురు బాలికల పట్ల గౌరవప్రదంగా ఎలా వ్యవహరించాలన్న విషయాన్ని తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు. మరీ ముఖ్యంగా బాలికలు పాఠశాలకు వచ్చే సమయంలో ఎలా మసలుకోవాలో కూడా తల్లిదండ్రులు తెలియజేసి పాఠశాలకు పంపాలన్నారు. పాఠశాలల్లో సరైన విద్యా బోధన అందజేస్తున్నప్పటికీ తప్పు చేసినప్పుడు విద్యార్థులను దండిస్తే ఉపాధ్యాయులపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా తిరుగుబాటు చేయడం మంచిది కాదన్నారు. తల్లిదండ్రుల వద్దకంటే ఉపాధ్యాయుల వద్దే ఎక్కువ సమయం గడుపుతారని, వారు తప్పుచేసినప్పుడు దండిస్తే దాన్ని మంచిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోటుబుక్ లు, షూలు, మంచిపోషకాహారం అన్నీ ఉచితంగా అందిస్తోందన్నారు. ఈనేపథ్యంలో ప్రతి విద్యార్థి విద్యలో రాణించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యతా రాహిత్యమే క్రమశిక్షణ తగ్గడానికి ముఖ్య కారణమని గుర్తించాలన్నారు. ప్రతి తల్లిదండ్రి ప్రతి నెలా పాఠశాలకు వచ్చి తమ పిల్లల విద్య, వ్యక్తిగత వ్యవహారాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, బాబయ్య, అనంతలక్ష్మి, పద్మావతి, యం.గోపాల్, రవికుమార్, యు.శంకరప్ప, నరసింహారావ్, నాగమణి, జి.సురేష్‌కుమార్, యన్.మనోహర్, జి.జయశంకర్, యన్.పద్మావతి, డి.అలీపీరా, అనురాధ, రాధిక తదితర సిబ్బందితో పాటు టీడీపీ శ్రేణులు అబ్బాస్‌ఖాన్, రషీద్‌ఖాన్, బాబావలిఖాన్, పాపారాయుడు, రాంచంద్ర, శంకర్, డీజిల్ గంగులప్ప, నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిది అంతులేని కథ

(మొదటి పేజీ (తరువాయి)


ముందే రిలీజ్ కావాల్సి ఉంది. ఎన్నికలకు ముందు చంద్రబాబు కుట్ర పన్ని అప్పుడు ఆ నిధులు రాకుండా చేశారు. మొదటి దశకే 41.5 కు మాత్రమే పోలవరాన్ని పరిమితం చేశారు. రెండోదశ అయిన 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మాణం జరగటం లేదు. అది పూర్తయితేనే ఉత్తరాంధ్రకు నీరు వెళ్తుంది. పోలవరాన్ని ఇప్పుడు బ్యారేజీకే పరిమితం చేశారు. ప్రాజెక్టును నట్టేట ముంచారు...వైఎస్ జగన్ కొన్ని వేల స్కూళ్లను నాడు-నేడు కింద బాగు చేశారు. జగన్ ఇచ్చిన బెంచీల మీద కూర్చుని చంద్రబాబు జగన్ని విమర్శించారు. సినిమా సెట్టింగ్ మాదిరి సెట్ చేసినా, అందులో పెట్టినవన్నీ జగన్ ఇచ్చిన బెంచీలు, కుర్చీలే. లోకేష్ విద్యా శాఖామంత్రిగా ఏ పనీ చేయలేదు. హోంమంత్రి అనిత చౌకబారు విమర్శలు మానుకోవాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వారాంతంలో ఎక్కడ ఉంటున్నారు?. అసలు వీరికి హెడ్ క్వార్టర్ ఏది? ..చంద్రబాబు ఇప్పటికీ అమరావతిలో ఎందుకు ఇల్లు కట్టుకోలేదు?. హైదరాబాద్లోని ఇంట్లోకి పవనికి తప్ప మరెవరికీ ప్రవేశం లేదు. ధాన్యం కొనుగోలు చేయటం చేతగాని మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా జగన్ని విమర్శిస్తున్నాడు. రేషన్ బియ్యంలో కమీషన్లు దండు కుంటున్నారు. షిప్ని సీజ్ చేశారా? రేషన్ మాఫియాని అరికట్టారా?. ఆస్పత్రులలో సరైన వైద్యం అందించలేని మంత్రి సత్య కుమార్ కూడా జగన్ని విమర్శించటం సిగ్గుచేటు. లోకేష్.. చంద్రబాబు ప్లేటు తీశారు. రేపు కుర్చీ కూడా తీసేస్తారు. దైవాన్ని అడ్డం పెట్టుకుని దుర్మార్గపు నాటకాలు ఆడుతున్నారు. రాజకీయ కక్షల కోసం నీచమైన రాజకీయాలు చేస్తున్నారు. అధికారం కోల్పోయాక ఏం అవుతారో ఆలోచించుకోవాలి" అంటూ అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# బాలాజీ రైల్వే డివిజన్

(మొదటి పేజీ (తరువాయి)

డివిజన్ ఏర్పాటు ద్వారా సమస్యలు తగ్గుముఖం పడతాయని భావిస్తు న్నారు.దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటుచేయనున్నారు. ఇది రాయలసీమకు దూరంగా ఉంది.అదే విధంగా విజయవాడ, గుంటూరు డివిజనల్ కార్యాలయాలు అమరావతి ప్రాంతంలో ఉన్నా యి. ఈ నేపథ్యంలో డివిజనల్ ప్రధాన కార్యాలయం దక్షిణ రాయలసీమలోని తిరుపతి ప్రాంతానికి లేకుండా పోతోంది. అందుకే తిరుపతి కేంద్రంగా బాలాజీ డివిజన్‌ను ఏర్పాటు చేయడం న్యాయ బద్ధంగా ఉంటుందని భావిస్తున్నారు. కేంద్రమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో తిరుపతి-ఒంగోలు, తిరుపతి-కాట్పాడి, పాకాల-ధర్మవరం, రేణిగుంట-ఎర్రగుంట్ల, ఎర్రగుంట్ల-నంద్యాల, శ్రీకాళహస్తి-నడికుడి, ఓబుళవారిపల్లె-కృష్ణపట్నం, కడప-బెంగుళూరుల మధ్య 1,550 కిలో మీటర్ల దూరం ఉన్న సెక్షన్లతో తిరుపతి డివిజన్‌ను ఏర్పాటుచేయాలని వారు కోరారు. దీంతో.. రైల్వే శాఖ సానుకూలంగా ఉందని.. త్వరలోనే అధ్యయనం ప్రారంభం అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం



**అమరావతి, డిసెంబర్ 5 :**

చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

# 8 నుంచి బ్రహ్మోత్సవాలు

**నంద్యాల, డిసెంబర్ 5 :**



జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. గత ఏడాది కంటే 30 శాతం ఎక్కువగా భక్తులకు శివరాత్రి ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తుల క్యూలైన్లు, మంచి నీరు, పారిశుద్ధ్యం, అటవీ ప్రాంతంలో నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఇక, ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి రోజు ప్రభుత్సవం, పాగా లంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనున్నాయి. ఇక, ఫిబ్రవరి 16వ తేదీన శ్రీ మల్లిఖార్జున స్వామి అమ్మవారి రథోత్సవం ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు చర్చించారు. అయితే, 11 రోజుల పాటు వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం తెలిపింది. ఏర్పాట్లు అన్ని జనవరి చివరిలోగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి



ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీశలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**గుత్తి, డిసెంబర్ 5:**

గుత్తి ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి నందు శుక్రవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికార పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకుల నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనల మేరకు ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లప్పతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కోనంకి నాగేశ్వరరావు మాజీ వార్డ్ కౌన్సిలర్ సుంకన్న సామాజిక సేవా కార్యకర్త జానకిరాముడు తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కేజీబీవీలో పేరెంట్స్ మీటింగ్

**ఆత్మకూరు, డిసెంబర్ 5**

ఆత్మకూరు కేజీబీవీ విద్యాసంస్థలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులలో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీసి శైలజ, ఏపీఓ నారాయణస్వామి, కేజీబీవీ సిబ్బంది హాజరయ్యారు. కేజీబీవీ విద్యార్థినులకు వరం లాంటిదని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి బాటలు వేసుకోవాలని, తల్లిదండ్రులు వారి భవిష్యత్తు తీర్చిదిద్దడానికి సహకరించాలని అధికారులు సూచించారు. కేజీబీవీ ఎస్ ఓ లీమారోజ్ పాఠశాలకు చెందిన నివేదికలు వినిపించారు.



మాతృమూర్తుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీసీ శైలజ



ఆత్మకూరు కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులు.

## గొర్రెల సహకార సంఘం కమిటీ ఎంపిక

**ఆత్మకూరు, డిసెంబర్ 5:**

ఆత్మకూరు మండలం పాపంపల్లి గ్రామం గొర్రెల సహకార సొసైటీ ఎన్నికలను శుక్రవారం నిర్వహించగా సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు గొర్రెల సహకార సొసైటీ సభ్యులు అందరూ హాజరైనారు. మండల టిడిపి ఇన్చార్జి బాలాజీ సూచనల మేరకు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి వెంకట్రామిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి తదితర నాయకులు హాజరై సొసైటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాపంపల్లి గొర్రెల సహకార సొసైటీ అధ్యక్షులుగా మడక నాగేశ్వర రెడ్డి ఉపాధ్యక్షులుగా బి చిన్న వెంకటేశులు డైరెక్టర్లుగా జి లక్ష్మన్న ఎస్ శ్రీనివాసులు, గుజ్జల వెంకటేశులు కె నారాయణ బి ఎల్లప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు సొసైటీకి అవసరమైన సేవలను అనునిత్యం అందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ సొసైటీని ప్రగతి పదంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ కి ఎన్నికైన సభ్యులు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, బాలాజీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు



పాపం పల్లి గ్రామంలో గొర్రెల పెంపకందార్ల సహకార సంఘం కమిటీ అధ్యక్ష , ఉపాధ్యక్షులు

## రైతు ఆత్మహత్యాయత్నం

### పవర్ గ్రిడ్ అధికారుల దౌర్జన్యం..

**తాడిపత్రి, డిసెంబర్ 5:**

తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో పవర్ గ్రిడ్ అధికారులు టవర్ల ఏర్పాటు విషయంలో రైతులతో చర్చించకుండా వారి అభిప్రాయాలను సేకరించకుండా నిర్లక్ష్యంగా నిరంకుశ వైఖరితో రైతులకి అందాల్సిన నగదు కంటే తక్కువ నగదు ఇచ్చి పవర్ గ్రిడ్ టవర్లను ఏర్పాటు చేస్తుండటంతో శుక్రవారం మనస్తాపం చెందిన రైతు గంగాధర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎర్రగుంటపల్లి గ్రామం నందు పవర్ గ్రిడ్ టవర్ల ఏర్పాటు విషయంలో అధికారులు రైతులతో చర్చించకుండా, నిరంకుశ ధోరణితో రైతులకు న్యాయంగా అందాల్సిన నగదు కంటే తక్కువ నగదు మొత్తాన్ని ఇచ్చి టవర్లను ఏర్పాటు చేస్తున్నారని ఎర్రగుంటపల్లి గ్రామంలోనిభూమి కోల్పోయిన రైతులు ఆరోపిస్తున్నారు. పవర్ గ్రిడ్ టవర్ల అధికారుల తీరుతో మనస్తాపం చెందిన రైతు గంగాధర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హుటాహుటిన గంగాదర్.ను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.బాధితుడి కుటుంబ సభ్యులు గంగాధర్‌కి ఏమైనా జరిగితే పవర్ గ్రిడ్ అధికారులు బాధ్యత వహించాల్సిందే అన్నారు.



రైతు గంగాధర్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

### విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.. విద్యార్థుల అభివృద్ధిలో గురువులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం .. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్- 3.0

**ఆత్మకూరు, డిసెంబర్ 5 :**

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 (మెగా పీటీమ్ ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ 3.0 ముఖ్య ఉద్దేశ్యం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావ మంచి వాతావరణం ఏర్పాటుతో వారి తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, ఆరోగ్యం, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో ఉన్నారని అవగాహన కల్పించడం అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారు హోమ్ వర్క్, స్టడీ చేసేలా చూడాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని, అలానే పుస్తకాలు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్, షూ, యూనిఫాం, పుస్తకాలు, బ్యాగ్ తదితర వాటిని విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ పాఠశాలలో పలు అభివృద్ధి, పిల్లలకు అవసరమైన పనులకు పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం మంచి నాణ్యమైన, రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుతో సన్న బియ్యంతో అందించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు పెద్ద పీట వేసి పాఠశాలలలో, కళాశాలలలో అనేక సదుపాయాలు, సంస్కరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు చదువుపై బాగా దృష్టి పెట్టి వృద్ధిలోకి రావాలని, వారికి ఏ రంగంలో రాణించాలని ఉంటే దాని సాకారం కోసం కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తాను పాఠశాలలో చదువుతున్న సమయంలో మా అమ్మ ప్రతి రోజు ఒక గంట నేను ఏం చదువుతున్నానో చూసుకునేది.. మా అమ్మ చూపించిన శ్రద్ధ వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు కలెక్టర్ సందేశం స్ఫూర్తిగా తీసుకుని తాము బాగా చదువుకుంటామని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం రాసిన వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎంతో స్ఫూర్తిదాయకం అని, సైంటిస్ట్ నుండి రాష్ట్రపతిగా ఎదిగారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.. రాబోయే కాలంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లలో ప్రతి రోజు కొంత సమయం తల్లిదండ్రులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు ప్రశ్నలు, సందేహాలను అడగగా, జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. తన అనుభవాలను తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరికి ఒక్కో నైపుణ్యం ఉంటుందని, వాటికి పదును పెట్టి ముందుకు తీసుకువెళితే వారు కోరుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చక్కగా అన్ని విషయాలు నేర్చుకోవాలని సూచించారు. వీలైనంత వరకు మనకు తెలిసిన వారి నుంచి మంచి విషయాలు నేర్చుకుని భవిష్యత్ లో మనం అనుకున్న దానిని సాధించవచ్చున్నారు ఏపీజే అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు.

ఎంపిపి హేమలత మాట్లాడుతూ విద్యతోనే జీవితం బాగుంటుందని, బాగా చదువుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉందని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పాఠశాల ప్రగతి నివేదికను సభకు తెలియజేశారు. 10వ తరగతికి సంబంధించి 100 రోజుల యాక్షన్ ప్లాన్ వివరించారు. పూర్వ విద్యార్థులు, దాతలు ఎంతగానో పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. తమ పాఠశాల నుండి చాలా మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. పీఏం శ్రీ ఉన్నత పాఠశాల అయినందున ఫైనాన్సియల్ అండ్ బ్యాంకింగ్ ఎడ్యుకేషన్ కోర్సు, ఎలక్ట్రానిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాతీయ స్థాయి ఫుట్ బాల్ లో పోటీలలో పాల్గొననున్న విద్యార్థిని విష్ణు ప్రణవి మన పాఠశాల నుండి ఉండడం ఎంతో సంతోషదాయకం అని హెచ్‌ఎం అన్నారు. పిల్లలు పలు పద్యాలను తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆలపించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గారు ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేశారన్నారు. అబ్బాయిలకు 21సం.లు.. అమ్మాయిలకు 18 సం. లు నిండినప్పుడు మాత్రమే పిల్లలకు వివాహం చేయడానికి వారి శరీరం, ఆరోగ్యం సహకరిస్తుందని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాఠశాల హెచ్‌ఎం ప్రతిజ్ఞ చేయించారు.

పదవ తరగతి విద్యార్థి విశ్వేశ్వర సాయి తల్లి మాట్లాడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంటిలో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.

ఇందులో భాగంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఆటలు పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలను సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి అందచేశారు. అనంతరం అందరూ విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు మేళతాళాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, ఆర్.ఓ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో మొక్కను నాటి నీరు పోశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు తయారు చేసిన గుడారం మరియు షూ రాక్, తాళ్లతో వేసే వివిధ ముడులను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్సు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ నమూనాలను పరిశీలించడం జరిగింది. లైబ్రరీ పరిశీలించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మెగా పిటిఎం 3.0 కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీదేవి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొమ్మయ్య, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపిపి హేమలత, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ, ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, ఎంఈఓ1 నరసింహ రెడ్డి, ఎంఈఓ2 రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీవిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆత్మకూరు హైస్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్





మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ ఆనంద్. ఆత్మకూరు హైస్కూల్లో ఎన్‌సిసి విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్







ఆత్మకూరు హైస్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఆత్మకూర్ హైస్కూల్లో తల్లిదండ్రులతో పాటు పాల్గొన్న విద్యారినీ విద్యార్థులు. జిల్లా కలెక్టర్‌తో ఫోటో తీయించుకున్న ఆత్మకూరు హైస్కూల్ సిబ్బంది

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ఆత్మకూరు డిసెంబర్ 5**

ఏ.ఎఫ్.ఎకాలజీ సంస్థ ఆద్వర్యంలో ఆత్మకూరు మండలం ముట్టాల మరియు పి.యాలేరు క్లస్టర్స్ కి సంబంధించి ప్రకృతి వ్యవసాయ రైతుల సమావేశం పి .యాలేరు గ్రామంలో నిర్వహించారు. మొత్తం 12 ఎకరాలలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న శ్రీలత పొలంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 120 మంది రైతులు హాజరయారు . ఈ సమావేశంలో పొలం రైతు శ్రీలత ప్రధాన రిసోర్స్ పర్సన్ గా తాను చేస్తున్న ప్రకృతి వ్యవసాయంలో అనుభవాలను, మెళుకువలను రైతులతో పంచుకున్నారు.తన పొలంలో పండిస్తున్న పలు పంటలు, వివిధ మోడల్స్, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వాటి ఉపయోగాలు గురుంచి తెలియజేస్తూ లైవ్ గా తన పొలంలో రైతులందరికీ ప్రాక్టికల్ గా చూపించారు. తాను పండించిన, పండిస్తున్న పలు పంటలు ఆదాయ వ్యయాలు గురుంచి వివరంగా తెలియజేశారు. ఈ సమావేశానికి హాజరయిన మిగతా రైతులు తాము చేస్తున్న ప్రకృతి వ్యవసాయం అనుభవాలను వివరించారు. ఏ .ఎఫ్ .ఎకాలజీ సంస్థ ఆత్మకూరు మండల టీం లీడర్ ఓబులపతి మాట్లాడుతూ రసాయన వ్యవసాయం ఎలా మొదలైంది, రసాయన వ్యవసాయం వలన కలుగుతున్న ఇబ్బందులలో ముఖ్యంగా భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోవడం, భూమి కలుషితం కావడం, తినే ఆహారం కలుషితం కావడం, రసాయన ఆహారం తినడం వలన ప్రజలు ఆరోగ్య పరంగా పడుతున్న ఇబ్బందులు గురుంచి వివరించారు. ఏ .ఎఫ్ .ఎకాలజీ సంస్థ వ్యవసాయ నిపుణులు వీరభద్రారెడ్డి మాట్లాడుతూ మీరు చేస్తున్న ప్రకృతి వ్యవసాయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృతి చేశారు. ఈ సమావేశంలో చిరుధాన్యాలు మరియు నిత్యావసర సరుకుల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏ .ఎఫ్ .ఎకాలజీ సంస్థ ప్రతినిధులు రుద్రయ్య, వీరభద్రా రెడ్డి, ఓబులపతి, వివేకానంద,సభిహా, రాజు, మధు, మంజు హాజరయారు.



పి యాలేరులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శ్రీలత



పి.యాలేరులో చిరుధాన్యాల స్టాల్

## విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ డే .. ఎంపిడిఓ తేజోష్ణ ..

**పామిడి, డిసెంబర్ 5:**

విద్యతోనే దేశాభివృద్ధి సాద్యం అవుతుందని అందువల్ల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలలకే పరిమితమైన తల్లిదండ్రులు ఉపాద్యాయుల సమావేశాలను ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణకుమార్ ఆద్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ విద్యార్థుల విద్య పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించడానికి ఇలాంటి సమావేశాలు ఎంతగానే దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలియజేశారు. విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏ రంగంలోనైనా గెలుపోటములు సహజమే అంటూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని అనుకున్న లక్ష్యాన్ని సాదించాలని పిలుపునిచ్చారు. చరిత్ర అద్యాపకులు బి.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందన్నారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వాన్ని పెంపొందించి సత్ప్రవర్తన కల్పించటానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. అద్యాపకులు రాజ్యలక్ష్మి, అక్కులన్న, రాధ, గోపీ, రాములు, రఫీ, అనంత, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ తేజోష్ణ.



విద్యార్థుల తల్లిదండ్రులకు భోజనం వడ్డిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ.

## రైతు నాగలింగం కుటుంబానికి అండ

**అమరావతి, డిసెంబర్ 5:**

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్లా నాగలింగం అప్పుల బాధల తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడటం దురదృష్టకరమైన, బాధాకరమైన సంఘటన అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నానని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

## చెక్కు బౌన్స్ కేసులో శ్రీ లక్ష్మీకి ఏడాది జైలుశిక్ష,

**అనంతపురం డిసెంబర్ 5:**

చెక్ బోన్స్ కేసులో శ్రీలక్షి భర్త , ఆమె భర్త అమిలినేని నరేష్‌కి అనంతపురం ఫస్ట్ క్లాస్ స్పెషల్ మెజిస్రేట్ కోర్టు ఏడాది జైలుశిక్ష విధించింది. ఈ సందర్భంగా ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ న్యాయం గెలిచిందన్నారు. ఐదు సంవత్సరాల క్రితం తనకు ఇవ్వాల్సిన డబ్బుకు శ్రీలక్షి భర్త , ఆమె భర్త అమిలినేని నరేష్ చెక్కులు ఇచ్చారన్నారు. చెక్కు బౌన్స్ కావడంతో ఎన్నిసార్లు విన్నవించుకున్నా డబ్బు ఇవ్వలేదన్నారు. దీంతో తాను కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. తన వైపు న్యాయం ఉంది కాబట్టి ఇప్పుడు ఐదు కోట్లకు వడ్డీతో సహా తొమ్మిది కోట్ల రూపాయలు నగదు చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. దీంతో తనకు న్యాయం జరిగిందని ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ సంతోషం వ్యక్తం చేశారు.


మృతుని భార్యకు ఆర్థిక సహాయం అందిస్తున్న జడ్పిటీసీ ఉమేష్

# మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం

**దాతృత్వం చాటుకున్న జడ్పిటిసి ఉమేష్..**

**అగళి, డిసెంబర్ 5 :**
స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన మహాలింగ గురువారం మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆకుటుంబానికి అగళి మండల జడ్పీటీసీ ఉమేష్ తన వంతుగా రు, 8000 ఆర్థిక సహాయం చేసి దాతృత్వం చాటుకున్నారు. ఆపదలోఉన్న ఆకుటుంబానికి ఆపన్నహస్తంలా ఆదుకుంటూ మృతుని భార్య చేతికి జడ్పీటీసీ ఉమేష్ ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకొన్నారు. మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని నింపి పార్టీ అండగాఉంటుందని భరోసా కల్పించారు.ఆర్థిక సహాయం అందుకున్న మృతుని కుటుంబీకులు జడ్పిటిసి ఉమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 8 మంది జూదరుల అరెస్టు

***రూ.41,350 స్వాధీనం..***

**బత్తలపల్లి, డిసెంబర్ 5:**
మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో గురువారం అర్ధరాత్రి పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు శుక్రవారం బత్తలపల్లి పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ శివారులోని చీనీ తోటలో గురువారం రాత్రి జూదం ఆడుతున్న స్థావరంపై బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆయన తన సిబ్బందితో కలిసి చేసిన దాడుల్లో 8 మంది పేకాటరాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుంచి రూ.41,350లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడు ద్విచక్రవాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ట్రైనీ ఎస్ఐ నాగ ప్రసన్న కానిస్టేబుల్ సుదర్శన్నాయుడు, రామాంజనేయులు, జనార్ధన్, ఆంజనేయులు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# నిత్యవసరాలు పంపిణీ చేసిన బాబా భక్తులు

**నల్లమాడ, డిసెంబర్ 5:**
నల్లమాడ, ఓబులదేవరచెరువు మండలాల్లో శనివారం పేదలకు భగవాన్ శ్రీ సత్యసాయి భక్తులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్ పర్సన్ కొర్రపాడు భరణి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లండన్ కు చెందిన బాబా భక్తులు పుష్ప పరమార్, వినుభాయ్, సునీత లు ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం, రెండు కిలోల కంది బేడలు, ఒక లీటర్ వంటనూనె, రాగి పిండి, రెండు కిలోల బెల్లం, ఉప్పు చీరలను 150 మందికి పంపిణీ చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చెప్పిన విధంగా లవ్ ఆల్, సర్ ఆల్ నినాదంతో పేదలకు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు లండన్ భక్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, భవాని, హరికృష్ణ, లక్ష్మీ ప్రసన్న, సాయి కృష్ణ, జున్ను, రాజు, నజీర్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.


పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సాయిబాబా భక్తులు

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి**
**భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు**

**బత్తలపల్లి, డిసెంబర్ 5:**
వివిధ కారణాలతో కష్టాల్లో చిక్కుకున్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, ధైర్యం చెబుతూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వారికి భరోసా కల్పించారు. శుక్రవారం మండలంలోని వెంకటగారిపల్లి, బత్తలపల్లి గ్రామాల్లో పర్యటించి, మృతుల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు. తొలుత వెంకటగారిపల్లి గ్రామానికి చేరుకుని గత నెల 16వ తేదీన గుండెపోటు తో మృతి చెందిన బోయపాటి సూర్యనారాయణ ఇంటికి చేరుకున్నారు. అతని భార్య సువర్ణమ్మ, కుమారుడు, కుమార్తెలను ఓదార్చారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదే గ్రామంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ స్టోర్ డీలర్ అదెప్ప, ఇతని కుమారుడు వెంకటరమణ సెప్టెంబర్ 13న రోడ్డు ప్రమాదంలో గాయపడి, కాలుకు శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. వారి ఇరువురిని పరామర్శించారు. టెన్షన్ ఎందుకు పెట్టుకున్నావు అంటూ ఆదెప్పకు ధైర్యం చెప్పారు. వెంకటరమణతో సైతం ప్రమాదం,చికిత్సలు ఎక్కడ చేయించింది. ఎన్ని రోజులు విశ్రాంతి తీసుకోమన్నారు తదితర వివరాలు ఆరా తీసి, త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. అక్కడ నుంచి వైఎస్సార్సీపీ నేత సాలక్కగారి శ్రీనివాసులు ఇంటికి చేరుకున్నారు. అక్కడ ఆయనతో గ్రామంలోని స్థితిగతులను చర్చించారు. అనంతరం బత్తలపల్లికి చేరుకుని ఈనెల 2వ తేదీన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న అశోక్ కుమార్ తల్లిదండ్రులు మినమనూరి మధు,పుష్పవతి దంపతులను ఆయన పరామర్శించారు. తాము ఇంట్లో ఎవ్వరూ లేమని, మా స్వగ్రామంలో జరగుతున్న జాతరకు వెళ్లగా ఇంట్లో, ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. రెండేళ్ల క్రితం తమ కుమారుడికి వివాహం జరిపించామని, కోడలు కాపురానికి రాకపోవడంతో ఈ దురాగతానికి పాల్పడినట్లు వారు కేతిరెడ్డికి వివరించారు. బాధితుల సమస్యలను తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేతిరెడ్డి మండలంలో పర్యటిస్తున్న సమాచారం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట ప్రధాన కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా ఆదికార ప్రతినిది గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్ కుమార్, కో ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మందల నరసింహుడు, కొట్టం శేఖర్, మాజీ సర్పంచు గొల్లపల్లి నరసింహారెడ్డి, ముల్లగూరి సంజీవ, పంచాయతీ నాయకులు పురుషోత్తం రెడ్డి, లక్ష్మీనారాయణ, మహేష్, గంగప్ప, వెంకటరాముడు, రామాంజనేయులు,మహేష్, నాగరాజు, నాయకులు బోయ సాంబ,ఈడిగ కాశప్ప, అజయ్ బండి వీరనారప్ప, బ్యాల పెదయ్య, చల్లా కృష్ణమనాయుడు, మందల నారాయణ, బిల్లేసూరి, దాదాపీరా, కొండారుపల్లి ఈశ్వరయ్య, చైతన్య రెడ్డి, అక్కిం ముసలప్ప, అప్పస్వామి, గవ్వల రమేష్, మందల హరి, సాకే కిరణ్ తదితరులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


బోయపాటి సూరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి


మాజీ స్టోర్ డీలర్ ఆదెప్ప కుమారుడు వెంకటరమణను పరామర్శిస్తున్న కేతిరెడ్డి. అశోక్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేతిరెడ్డి

# మొక్కుబడిగా మెగా పేరెంట్స్ డే

**హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులు..**

**బత్తలపల్లి, డిసెంబర్ 5:**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పురోగతిని సమీక్షించడానికి, విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడానికి మండల వ్యాప్తంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమం మొక్కుబడి వ్యవహారంగా మిగిలిపోయింది. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కాకపోవడం విద్యాశాఖ అధికారులకు నిరాశనకు గురిచేసింది. మండలంలోని ఏ పాఠశాలలోనూ కనీసం సగానికి సగం మంది తల్లిదండ్రులు కూడా హాజరు కాలేదు. తల్లిదండ్రులు ఈ సమావేశం పట్ల ఉత్సాహం చూపకపోవడం స్పష్టంగా కనిపించింది. పిటిఎం ఉద్దేశం మంచిదైన, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా పురోగతిని గురించి తెలుసుకునేందుకు సమయం కేటాయించకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.కేవలం అధికారులు,కొన్ని చోట్ల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటి చైర్మన్ల అధ్యక్షతన ఉపాధ్యాయుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో తహసిల్దార్ స్వర్ణలత, రామాపురం పాఠశాలలో ఎంపీడీవో నరసింహనాయుడు, వివిధ పాఠశాలలో ఎంఈఓ లు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్, ఈఓఆర్డి కిష్టప్ప వంటి అధికారులు ప్రత్యేకంగా హాజరై, సర్వేపల్లి విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం వంటి పథకాల గురించి వివరించారు. మార్కుల ప్రగతి కార్డులు అందజేయడం, సైన్స్ గణితం ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అయితే తల్లిదండ్రులు భాగస్వామ్యం లేకపోవడం వలన ఈ ప్రసంగాలు కేవలం అధికారులకే పరిమితమైనట్టు స్పష్టమైనది. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం అని అధికారులు చెప్పిన వారు హాజరు లేకపోవడం పై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


మెగా పేరెంట్స్ డేలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పిల్లలు


విద్యార్థుల క్రీడా ప్రగతిని వివరిస్తున్న ఉపాధ్యాయులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

# విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం

***ఎమ్మెల్యే ఎంఎస్ రాజు..***
***మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..***

**గుడిబండ, డిసెంబర్ 5:**
పిల్లల భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం భాగస్వామ్యం కావాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. గుడిబండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని తమ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్న విద్యతోపాటు పట్టుదల కృషి ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తు కోసం కష్టపడి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు సైతం తన పిల్లలకు పూర్తి సహకారాలు అందించాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం ఏ రాష్ట్రంలో చేయనంత మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ప్రిన్సిపాల్ లు యశ్వంత్ కుమార్ మంజుళ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు

# 19 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

***ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..***

**అగళి, డిసెంబర్ 5:**
అగళి మండలానికి చెందిన 19 మందికి 6 లక్షలకు పై చిలుకు మొత్తానికి చెక్కులను ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు.అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేసుకొన్న వారందరికీ ఆర్థిక ఆదుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచయాదవ్, మాజీ ఎంపీపీ బసవరాజు, క్లస్టర్ కోకన్వీనర్ కమ్మరి శివన్న, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ పుట్ట స్వామి,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,నాయకులు క్రిష్ణప్ప సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అమ్మాజీ ట్రేడర్స్ ప్రారంభం

**అమరాపురం,, డిసెంబర్ 5:**
అమరాపురం, హేమావతి రోడ్డులో నూతనంగా శ్రీ అమ్మాజీ ట్రేడర్ ను నిర్వాహకులు రాంప్రసాద్, జె.సి. రవీంద్ర లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ వినాయక, శ్రీలక్ష్మి, శివపార్వతుల ఫోటోలకు పూజలు నిర్వహించి వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రాంప్రసాద్, జె.సి. రవీంద్ర మాట్లాడుతూ తమ దగ్గర పంట పొలాలకు నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందు,ఎరువులు, పురుగుల మందు స్ప్రే పంపులు తదితర వ్యవసాయ అనుబంధ సామాగ్రీలు తమ దగ్గర అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల కేంద్రం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు శ్రీ అమ్మాజీ ట్రేడర్స్ ను సంప్రదించాలని వారు కోరారు. శ్రీ అమ్మాజీ ట్రేడర్స్ ప్రారంభం కావడంతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జేసి.రవీంద్ర, రాంప్రసాద్ కుటుంబ సభ్యులు ఎస్ ఆర్.చిత్తయ్య మరియు స్నేహితులు పాల్గొన్నారు. విచ్చేసిన వారికి స్వీట్లను పంచిపెట్టారు.


శ్రీ అమ్మాజీ ట్రేడర్స్ ప్రారంభిస్తున్న రవీంద్ర , రామ్ ప్రసాద్
పూజలు నిర్వహిస్తున్న కుటుంబీకులు బంధుమిత్రులు

# దివ్యాంగులను అందరితో సమానంగా ఆదరించాలి

**అమరాపురంలో దివ్యాంగుల ర్యాలీ..**

**అమరాపురం, డిసెంబర్ 5:**
దివ్యాంగులను అందరిత సమానంగా చూడాలని ఎంపీడీవో రామారావు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ఆర్డిటి ఎ.టి. ఎల్. అనసూయ, అధ్యక్షుడు ఓంకార్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అమరాపురం మండలంలో దివ్యాంగులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అమరాపురం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేత పట్టుకొని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో మానవహారం నిర్వహించారు. దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని, తమను సకలాంగులతో సమానంగా చూడండి అంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ ప్రాంతం నుంచి పాఠశాల ఆవరణ వరకు తిరిగి వచ్చి పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో రామారావు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి ,వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ దివ్యాంగుల అధ్యక్షుడు ఓంకార్ వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు చిన్న చూపు చూడవద్దని ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు కోరారు . అమరాపురం మండలం తంబలహట్టి గ్రామానికి చెందిన అందురాలు దీపిక మహిళ ప్రపంచ కప్ క్రికెట్లో కెప్టెన్గా సారథ్యం వహించారని కప్ గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. దివ్యంగులు బాధపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. దివ్యాంగుల కోసం మండల కేంద్రమైన అమరాపురంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.


అమరాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ఆర్డిటి ఎటి.ఎల్.అనసూయ

# 13,14 న జిల్లా స్థాయి మెగా వాలీబాల్ పోటీలు

**అగళి, డిసెంబర్ 5:**
అగళిలో ఈనెల 13,14 తేదీల్లోజిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కరియన్న, యశ్వంత్,మంజు, తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లా స్థాయి వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఈనెల 13,14 తేదీల్లో నిర్వహిస్తామని, ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ,33,333 రెండవ బహుమతి గా 22,222 మూడవ బహుమతిగా 11,111 నాలుగవ బహుమతి 5,555 అందించడం జరుగుతుందన్నారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొనే వారు ఏ టీం అయినా ఆ టీంలోని క్రీడాకారులు ఒకే మండలానికి చెందినవారై ఉండాలి, అదేవిధంగా ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలన్నారు. ఎటువంటి ప్రవేశ రుసుము ఉండదన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆసక్తి గల క్రీడాకారులు డిసెంబర్ 5 లోపు జట్ల వివరాలను నమోదు చేసుకోవాలి, ముఖ్య గమనిక :- ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడాకారులకు మాత్రమే వాలీబాల్ పోటీలో పాల్గొనడానికి అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు కరియన్న 9440366050, యశ్వంత్ 868559036, మంజు7799664868 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలన్నారు.


టోర్నమెంట్ నిర్వాహకులు కరియన్న,యశ్వంత్, మంజునాథ్






చిన్నతుంబళంలో మెగా పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైన టీడీపీ నాయకులు. చిన్నతుంబళంలో డ్యాన్స్‌తో అలరిస్తున్న బాలికలు. నృత్య గేయాలతో అలరించిన విద్యార్థులు. పెద్దకడబూరు జెడ్పీ పాఠశాలలో డ్యాన్స్‌తో అలరిస్తున్న బాలికలు

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు అడుగు

### అట్టహాసంగా మెగా పేరెంట్స్ మీటింగ్.. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి..

**పెద్దకడబూరు, డిసెంబర్ 5 :**
పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బడి వైపు ఒక అడుగు వేయాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎంఈవోలు ఉస్మాన్ బాషా, రామమూర్తి, తహశీల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరులోని జెడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు ముఖ్య అతిథి నరవ రమాకాంతరెడ్డికి జానపద గేయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. హనుమాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, టీడీపీ నాయకులు బీపీ ఈరన్నకు అక్కడి విద్యార్థులు స్వాగతం పలికారు. కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల (మెయిన్), ప్రాథమిక పాఠశాల (ఆదిఆంధ్ర) నందు మెగా పేరెంట్స్ మీటింగ్ అట్టహాసంగా జరిగింది. చిన్నతుంబళం గ్రామ జెడ్పీ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ కు సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, మాల శివ, సీపీఎం నాయకులు బాపురం హనుమంతు హాజరయ్యారు. అక్కడి విద్యార్థులు ఆటా పాటతో అలరించారు. హెచ్ మురవణి గ్రామ జెడ్పీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల (మెయిన్), ప్రాథమిక పాఠశాల (ఆదిఆంధ్ర) ల్లో ఎంఈవో ఉస్మాన్ బాషా ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. కంబదహాల్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ కు టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప హాజరయ్యారు. చిన్నకడబూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న హాజరయ్యారు. నౌలేకల్ గ్రామ జెడ్పీ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో పిల్లల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందాలంటే తప్పనిసరిగా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, దీనిలో భాగంగానే కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసిందన్నారు. తల్లిదండ్రులు వలసలు వెళితే తమ పిల్లలను వలసకు తీసుకొని వెళ్లరాదన్నారు. వలసకు తమ పిల్లలను తీసుకుపోయినట్లయితే చదువు కుటుపడుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన గావించాలని, చదువుతోపాటు క్రీడల్లోను రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఇటీవల జరిగిన మాక్ అసెంబ్లీలో పెద్దకడబూరు, హెచ్ మురవణి జెడ్పీ పాఠశాల విద్యార్థులు వీరేంద్ర, పవిత్ర ప్రతిభ చాటడడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులందరూ చక్కగా మాట్లాడే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, వైద్యాధికారిణి ఫిరదౌస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్పీ రాఘవేంద్ర, కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు వీరేష్ రాజు, హుసేనప్ప, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్లు గుమ్మల స్వామిరాజు, పెద్ద హనుమంతు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ






హెచ్ మురవణిలో మెగా పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైన ఎంఈవో - 1 ఉస్మాన్ బాషా. మాట్లాడుతున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప. కంబదహాల్‌లో పేరెంట్స్ మీటింగ్‌కి హాజరైన్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప. నౌలేకల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైన నాయకులు



అనుమానాస్పదంగా చనిపోయిన వివాహిత నాగమ్మ

# బావిలో పడి వివాహిత అనుమానాస్పద మృతి

*ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి చనిపోయిదంటున్న భర్త..*
*అల్లుడే చంపాడంటున్న అమ్మాయి తల్లిదండ్రులు..*

**కోసిగి, డిసెంబర్ 5 :**
కోసిగి మండలం పరిధిలోని దుద్ది గ్రామంలో వివాహిత మాలదాసరి నాగమ్మ (19 ) భర్తతో కలసి వ్యవసాయ పనులకు పొలం వద్దకు వెళ్లి బావిలో శవమై కనిపించడం పలు అనుమానాలకు దారితీసింది. మృతురాలు భర్త ఏమో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిందని చెబుతుండగా ఆమె తల్లిదండ్రులు మాత్రం తమ బిడ్డను భర్తే కొట్టి చంపడని ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కోసిగి మండలం పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన మాలదాసరి తిక్కమ్మ తిమ్మప్ప దంపతుల కుమార్తె మాలదాసరి నాగమ్మ (19) ను మండల పరిధిలోని దుద్ది గ్రామానికి చెందిన చింతమాను నరసింహులు అనే వ్యక్తి కి దాదాపు ఎండేళ్ల క్రితం ఇచ్చి వివాహం చేశారు.వీరికి ఇప్పటివరకుపిల్లలు లేరు వీరు గ్రామంలో 6 ఎకరాల భూమిని కౌలుకు చేసుకొని జీవనం చేస్తున్నారు. అయితే శు క్రవారంనాడు భర్త నరసింహులు ఉదయం 6 గంటలకే పొలానికి పొలానికి నీళ్లు కట్టడానికని వెళ్లగా మృతురాలు నాగమ్మ .భర్త కు అన్నంసద్ది తీసుకొని 9 గంటలకు పొలం కు వెళ్ళింది.తర్వాత ఇరువురు కలసి మొక్కజొన్న పంటకు నీళ్ల మందు కొట్టాలని భర్త నరసిములు పంపు తో మందు కొడుతుండగా మృరాలు నాగమ్మ అక్కడికి సమీపంలో గల బావి నుండి నీళు తెచ్చి మందు పంపుకు అందిస్తూ ఉండేది.ఈ క్రమంలో బావి దగ్గరికి నీళ్లు తెచ్చేందుకు వెళ్లి ఎంతసేపటకి రాకపోవడంతో భర్త నరసిములు బావి దగ్గరికి వెళ్లి చూడగా బావిలో నీళ్ల కోసం తీసుకెళ్లిన బిందె తెలియాడుతూ కనిపించింది. వెంటనే అనుమానం వచ్చి బావిలో దూకి వెతుకగా దొరకక పోవడంతో గట్టిగా అరువగా చుట్టు పక్కల పొలాల రైతులు వచ్చి బావిలో దూకి వెతుకగా నీటిలోమునిగి చనిపోయిన నాగమ్మ దొరికింది వెంటనే బయటకు తీశారు.అయితే నాగమ్మ కాలుజారి బావిలో పడి చనిపోవడం పలు అనుమానాలకు దారి తీసింది. నాగమ్మకి ఈత వచ్చునని ఆమె బంధువులు తెలిపారు. ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోవడానికి అవకాశమే లేదని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని తహశీల్దార్ వేణుగోపాల్, సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి లు సందర్శించి విచారణ చేపట్టారు.



: సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్, సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి

## ప్రత్యేక విద్యుత్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

*విద్యుత్ శాఖ ఏఈ నారాయణ స్వామి..*




**పెద్దకడబూరు, డిసెంబర్ 5 :**
ఎమ్మిగనూరు పట్టణంలో నేడు అనగా శనివారం జరిగే ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పెద్దకడబూరు విద్యుత్ శాఖ ఏఈ నారాయణ స్వామి శుక్రవారం వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మిగనూరులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వారి కార్యాలయం నందు ఈ నెల 6న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమం ఎమ్మిగనూరు డివిజన్ ఆధ్వర్యంలో జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఛైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు విజయ లక్ష్మి హాజరవుతారన్నారు. ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోని గూడూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం సబ్ డివిజన్ పరిధిలోని 11 సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడునని తెలిపారు. కావున పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల వినియోగదారులు ప్రత్యేక విద్యుత్ అదాలత్ లో పాల్గొని తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం

### గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 3.0 .. ఎమ్మెల్యే డాక్టర్ బి.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 5 :**
విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం అని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరులోని గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజ్, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్సటీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బాధ్యతగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు. డిజిటల్ టెక్నాలజీని చదువుల కోసం మాత్రమే వినియోగించటానికి సూచిస్తూ దారితప్పించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి



విద్యార్థినులతో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి

పుస్తకాలు, బ్యాగులు, షూస్, యూనిఫార్ములు మరియు “డొక్కా సిత్తమ్మ భోజన పథకం” ద్వారా పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువులు ఉపాధ్యాయులే అయినందున వారి సేవలను ఆయన ప్రశంసించారు. చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, %చీజజ% మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు మరియు రాబోయే పరీక్షల్లో పూర్తిస్థాయిలో ప్రయత్నించి ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. తరువాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.




విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి

## బోయ సంజన్నకు సిఎం రిలీజ్ ఫండ్ అందజేత

*ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ..*

గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామానికి చెందిన బోయ సంజన్నకు రూ. 4,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సంజన్నకి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరపున ఈ సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన వారికి ఇలాంటి సహాయాన్ని నిరంతరం అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



బాధితునికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి



## నేడే కోసిగిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

*కోసిగి విద్యుత్ ఏఈ వీరేశ్..*

**కోసిగి, డిసెంబర్ 5:**
విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరం కోసం ఎమ్మిగనూరు డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ప్రత్యేక విద్యుత్ అదాలత్ శనివారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు కోసిగి విద్యుత్ ఇంజనీర్ వారి కార్యాలయంలో నిర్వహించ బడునని విద్యుత్ ఏ ఈ వీరేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఆహ్వానితులు హాజరవుతారన్నారు. ఇందులో ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోని గూడూరు ఎమ్మిగనూరు, మంత్రాలయం సబ్ డివిజన్ పరిధిలోని 11 సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ వినియోగం దారులకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరవుతారని, వినియోగదారులు పరిష్కరం కానీ మీ విద్యుత్ సమస్యలు రాతపూర్వకంగా రాసి ఇచ్చి పరిష్కరించుకోమని వీరేశ్ తెలిపారు.



ఎర్రబల్లె లో వైసిపి నాయకులతో సమావేశమైన వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి

### వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి

**దువ్వూరు, నవంబర్ 5:**
మండలంలో గ్రామస్థాయిలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలు,లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో వైసిపిగ్రామ కమిటీలు కృషి చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం యం. యర్రబల్లె గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి సారథ్యంలో గ్రామ కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుసా నారాయణరెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, ఊటుకూరు ఆధరత్ రెడ్డి, యనమల వెంకటేశ్వరరెడ్డి, మూల ఈశ్వరరెడ్డి, సి. నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా పేరెంట్స్ డే

**కోసిగి, డిసెంబర్ 5:**
కోసిగితో పాటు మండల పరిధిలోని హైస్కూళ్లు, పాఠశాలల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ డే వేడుకలు సంబంధిత ప్రాధానోపాధ్యాలు శుక్రవారంనాడు పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి బాలికల, బాలుర హైస్కూల్లో జరిగిన పేరెంట్స్ డే కార్యక్రమానికి మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోసిగికి వచ్చిన ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేరెంట్స్ డే సమావేశంలో రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలను వలసలు తీసుకెళ్లవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ప్రతి రోజు పిల్లలతో మాట్లాడి వారికి చదువు పట్ల తగు సూచనలు చేయాలన్నారు.ప్రతి విద్యార్థి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.10 తరగతిలో మంచి మార్కులు సాధించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు అలాగే ఏపీ మోడల్ స్కూల్ లోనూ, కెజిబివి స్కూల్ లోనూ పేరెంట్స్ డే సందర్భంగా కన్నుల పండుగగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..ఇందులో ఎంపిడిఓ మహబూబ్ భాష, ఎంఇఓ బాలయ్య టీడీపీ నాయకులు పల్లెపాడురామిరెడ్డి నర్సారెడ్డి కోసిగి సర్పంచ్ అయ్యమ్మ, మాజీ జెడ్పిటీసీ వెంకటేష్, జ్ఞానేశ్, మాణిక్యరాజు షోరూమ్ వీరేశ్, ఎస్సి ఈరన్న సాతనూరు కోసిగయ్య, హెూలాగుండా కోసిగయ్య వక్రాని వెంకటేసులు పోతుల వీరారెడ్డి, అర్జున్ , సొట్టయ్య, నరసయ్య, హెచ్ ఎమ్ లు విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి

## ఘనంగా గుత్తి డీజిల్ షెడ్ 62వ వార్షికోత్సవ వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 5:**
గుత్తి డీజిల్ ఎలక్ట్రికల్ షెడ్ 62వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 62వ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని కథ కొద్ది కొద్ది రోజులుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న గుత్తి డీజిల్ షెడ్ అధికారులు శుక్రవారం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు గుంటకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఏడిఆర్ఎం సుధాకర్ గుంతకల్ ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మమతా గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ పిల్లలచే కేకు కట్ చేసి అధికారులకు సూపర్వైజర్ల కు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ఇండియన్ రైల్వేస్ లోనే గుత్తి షెడ్డు కు నెంబర్ వన్ స్థానం ఉంది ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది సిబ్బందికి అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## ఘనంగా పేరెంట్స్ డే

**గంగవరం, నవంబర్ 5:**
గంగవరం హైస్కూల్లో పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గంగవరం మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడు, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షులు ప్రసాద్ నాయుడు, మండల ఐటీడీపీ అధ్యక్షులు యుగంధర్ నాయుడు, మండల ఎస్సీ సెల్ రవి, హైస్కూల్ చైర్మన్ తులసి, పంచాయతీ టిడిపి అధ్యక్షులు ఆనంద నాయుడు, కార్యదర్శి బాలాజి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### మల్లికార్జున రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య..

**అట్లూరు, డిసెంబర్ 5:**
విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలను ఉపాధ్యాయులు నేర్పించాలని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు. మల్లికార్జున రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల . అమర్నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. శుక్రవారం అట్లూరు క్రాస్ రోడ్ నల్ల గుండు గారి పల్లి ప్రాథమిక పాఠశాల, అట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఈఓ విలియం రాజు, సర్పంచ్ యల్లమ్మ ,ప్రధానోపాధ్యాయుడు శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో విద్యావ్యవస్థను మెరుగు పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ఆలోచన విధానాలతో రాష్ట్రంలో మోడల్ విద్యావ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లు ఉందన్నారు. సమాజంలో ఎవరు ఏ వృత్తి చేపట్టినా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించిందన్నారు. ఆరు నెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగు యువత అధ్యక్షులు బోవిల్ల.జయ కృష్ణారెడ్డి, బోవిల్ల. విష్ణువర్ధన్ రెడ్డి , శివరాం రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాకి రుషికేశవ , బైర గాని పరమేష్ యాదవ్ , సంజీవ్, డీలర్ గంగిరెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, పొ త్త పి నరసింహ, మట్లీ ఈశ్వర్ రెడ్డి, బోవిల్ల. హరికృష్ణ రెడ్డి, దేవర వెంకటేష్, కాసల టైలర్ అయ్యవారయ్య, సిగి రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## ఆడపిల్లలను చదివిద్దాం.. దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

### సూపర్వైజర్ జమీలా,,

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 5:**
ఆడపిల్లలకు వివాహం కంటే విద్య చాలా ముఖ్యమని కౌన్సిలర్ ఎస్.ఎం.గౌస్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జమీల పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మోడంపల్లె ఉర్దూ మున్సిపల్ హైస్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లకు వివాహం చేసి పంపాలని చూస్తారని, కానీ విద్య నేర్పిస్తే ఆమె భవిష్యత్తులో స్వశక్తి తో జీవించగలదని వివరించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను సమానంగా చూస్తూ విద్యను అందించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎం. సి చైర్మన్ లాల్ భాష, మన సేవా సమితి అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుసేన్, ఉపాధ్యాయులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న కౌన్సిలర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జమీలా. తదితరులు

## ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

### ఎంఈఓలు రమణయ్య, భాస్కర్..

**దువ్వూరు, నవంబర్ 5 :**
దువ్వూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో ఘనంగా మెగా పేరెంట్స్ , టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. మండలంలోని జడ్పిటిసి హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు పాఠశాల పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలు గా మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి, తహసిల్దార్ సంజీవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్, శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి,సౌజన్య, ఏపీఓ లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తోడ్పడేలా పండుగ వాతావరణంలో ఏర్పాటు చేశారని, అందరూ కలిసి విద్యా ప్రమాణాలు, పాఠశాలల పురోగతి, సమస్యలు, ఇతర అంశాల పై తల్లిదండ్రులతో చర్చించారు. పాఠశాలలో ప్రవేశపెట్టిన మూల్యాంకన పుస్తకాల ద్వారా పరీక్షలు నిర్వహించడం, వాటిని తల్లిదండ్రులకు చూపించడం ద్వారా పిల్లల ప్రోగ్రెస్ను తెలియపరిచారు. పిల్లలు పరీక్షల్లో ఎలా రాశారు, వారికి ఎన్ని మార్కులు వచ్చాయి, చదువుల్లో వారి స్థాయి ఏమిటి వంటి విషయాలను తల్లిదండ్రులకు చూపించడం ద్వారా పిల్లల ప్రతిభను గురించారు . ఈ చర్యలన్నీ పిల్లల భవిష్యత్తును మెరుగుపరచడానికి ఉద్దేశించినవే అన్నారు. పిల్లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మండల అధికారులు



విద్యార్థులకు బహమతులు అందిస్తున్న దృశ్యం

## జడ్పీ బాయ్స్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0

**బద్వేలు, డిసెంబర్ 5:**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు అనేక సామాజిక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారిని సరైన దారిలో నడిపించే బాధ్యతలో ఉపాధ్యాయుల ప్రాధాన్యత ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ముఖ్యమని తెలిపారు. రేపటి రాష్ట్ర భవిష్యత్తును మలచే విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, పలు సంస్కరణలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తేనే విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు మరెక్కువ అవకాశాలు లభిస్తాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు, స్టేట్ ఎపిఐఐసి డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ పోకల నరసింహారెడ్డి హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకటసుబ్బారెడ్డి ఎల్ ఎస్ బి డాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, నాయకులు



యాత్ర సభ్యులకు స్వాగతం పలుకుతున్న ఆర్డీవో, ఎమ్మార్వో

## కాశీ తమిళ సంగమం యాత్ర సభ్యులకు స్వాగతం

### ఆర్డీవో సాయిశ్రీ..

**దువ్వూరు, నవంబర్ 5 :**
కాశీ తమిళ సంగమం యాత్ర సభ్యులకు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ స్వాగతం పలికారు. దువ్వూరులోని బైపాస్ రోడ్డులోగల ఆంజనేయస్వామి గుడి వద్ద తమిళ సంఘం సభ్యులు కన్యాకుమారి నుంచి కాశి వరకు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే భారత్ - శ్రేష్టభారత్ అనే నినాదంతో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు తిరుపతి నుంచి నంద్యాల వరకు యాత్ర సాగుతుందన్నారు. రాత్రికి నంద్యాలలో ఉంటామని యాత్ర సభ్యులు తెలిపారు. అనంతరం యాత్ర సభ్యులు లకు ఆర్డిఓ సాయి శ్రీ, తహసిల్దార్ సంజీవరెడ్డి లు సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, విఆర్ఓ జహురుద్దీన్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో సమావేశం నిర్వహిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్, ఏరువాక కేంద్రం సభ్యులు

## రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటపై అవగాహన సదస్సు

**దువ్వూరు, నవంబర్ 5:**
దువ్వూరు మండలం దసరి పల్లి, నారాయణపల్లి గ్రామాలలో మొక్కజొన్న పంట నిర్వహణ పద్ధతులపై ఏరువాక కేంద్రం కడప కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమంలో పంట ఉత్పత్తి సంబంధిత అంశాలైన విత్తన మోతాదు, వరుసల మధ్య దూరం, ఎరువుల నిర్వహణ, నీటి యాజమాన్యంపై వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఫాల్ కత్తెర పురుగు నియంత్రణ చర్యలు కూడా రైతులకు వివరించారు. 7 రోజుల వయస్సు ఉన్న పంటలో 1500 %జూజూఎ% వేప నూనెను లీటరుకు 5 మి.లీ చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. తరువాత దశల్లో పురుగు ప్రబలినప్పుడు ప్రారంభ దశల్లో క్లోరిపైరీఫాస్ 2.5 మి.లీ లేదా క్వినాల్ఫాస్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పురుగు తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా/ఎకరా ఉపయోగించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ ఎం. ప్రకాశ్, అమీర్ , రైతులు పాల్గొన్నారు.

## రహదారిపై భారీ గుంతలు.. ఆదమరిస్తే ఆస్పత్రికే!

### పట్టించుకోని ఆర్ఎంబి అధికారులు..

**అట్లూరు, డిసెంబర్ 5:**
బద్వేల్- కడప ప్రధాన రహదారి అట్లూరు ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి బద్వేల్ వరకు ప్రధాన రహదారి గోతుల మయంగా ఉండ దంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు రాత్రి సమయాలలో రోడ్లపై పెద్ద పెద్ద గొయ్యిలు ఉండడంతో ఆ గోతులలో ద్విచక్ర వాహనం పడడం వల్ల అదుపుతప్పి గాయాల పాలై ఆసుపత్రికి చేరిన సంఘటనలు చాలా ఉన్నాయి. కుంభగిరి సమీపాన గంగానగరం చెరువు, రాజు పాలెం కవ్వా సెంటర్ , రాజుపాలెం చెరువు మలుపు , వెంకటశెట్టిపల్లి , కొంగర వీడు, బైనపల్లి , బద్వేల్ బాకరాపేట దగ్గరలో ఏర్పడిన భారీ గొయ్య లు ప్రమాదానికి దారి తీసే పరిణామం ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేడు. రాత్రి వేళలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ గేటు వేసే సమయంలో వాహనదారులు గేటు పడితే ఎక్కడ తమ సమయం వృధా అయిపోతుందని కంగారులో వాహనాలను వేగం గా నడుపుతున్నారు.అదే సందర్భంలో వాహనం గనుక ఆ గొయ్యిలో పడితే ఇక వాహనదారుడు కచ్చితంగా ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లపై ఉన్న భారీ గుంతలను పూడ్చి మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.





పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న కూటమి నేతలు

## పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు

**రామకుప్పం, డిసెంబర్ 5:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కెంపసముద్రం, బల్ల, ఏపీ మోడల్ స్కూల్, పంద్యాల మడుగు, కొంగనపల్లి, విజలాపురం, వీర్నమల తదితర పాఠశాలల్లో పచ్చ తోరణాలు కట్టి సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, పిల్లలు కావాల్సిన మౌలిక వసతులు కల్పించారు. విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులకు తెలియజేసేందుకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, కామరాజు నాయక్,నేతలు నరసింహులు, సీతాపతి, రామ్మూర్తి, చలపతి, చిన్న కృష్ణ, కృష్ణ నాయక్, గురప్ప, వెంకట్రామ గౌడు, గంట్లప్ప గౌడు,సాలాం సాబ్ ,మహమ్మద్ రఫీ, రామకృష్ణప్ప, విశ్వనాథ్, రవిరెడ్డి, జయశంకర్, ఆదిల్, నియజ్, అవినాష్ ,బాలు, సుబ్రి, శంకరాచలం, మంజునాథ్, సురేష్,అమర్,కృష్ణారెడ్డి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఆత్మీయ సమావేశానికి హాజరైన కూటమి నేతలు

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**హిరమండలం, నవంబర్ 5 :**
మండలంలోని ఎం.అవలంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం జె.సరోజిని ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాడ్రంకి.పల్లవి మాట్లాడుతూ విద్య తోనే సమాజాభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ఆమె. తెలిపారు.పిల్లలు ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.విద్యతో పాటు ఇతర అంశాలు పై నైపుణ్య పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యా కమిటీ.చైర్మన్ గంగు.వెంకటరావు, విశ్రాంతి హెచ్ ఎం లావేటి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ పల్లవి


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ పల్లవి

# బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

### కెజీబీవీ అదనపు తరగతి గదులు ప్రారంభం.. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ..

**హిరమండలం, నవంబర్ 5 :**
హిరమండలం మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కేజీబీవీ జూనియర్ కాలేజి అదనపు గదులను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం ప్రారంభించారు.కేజీబీవీ హైస్కూల్ లో కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, అదనపు తరగతి గదులు కాంపౌండ్ వాల్ నిర్మాణాలు 63.35 లక్షల రూపాయిల సమగ్ర శిక్ష నిధులతో చేపట్టగా, కేజీబీవీ జూనియర్ కాలేజ్ అదనపు వసతి గదులను 1 కోటి 60 లక్షల నిర్మించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు.విద్య తోనే సమాజాభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు.తిరుపతి రావు, ఎస్.ఓ.కృష్ణవేణి,అధికారులు, కూటమి నాయకులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్

# రాయల చెరువు ద్వారా రబీకి సాగునీరు విడుదల

**పెద్దకడబూరు, డిసెంబర్ 05 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లో ఉన్న రాయల చెరువు ద్వారా రబీ సీజన్ కు శుక్రవారం సాగునీరు విడుదల చేశారు. రాయల చెరువు పరిధిలోని ఉన్న రైతాంగం కోరిక మేరకు సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, చంద్ర, మాల శివ, మాల రవి, ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్ స్పెక్టర్ ఖాజా, లస్కర్ గులాం రాయల చెరువు నుంచి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల చెరువు పరిధిలో ఉన్న రైతాంగం రబీకి సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. రాయల చెరువు కింద ఉన్న రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.


రాయల చెరువు నుంచి సాగునీరు విడుదల చేస్తున్న దృశ్యం

# గండిపాలెం జలాశయం గేట్లు ఎత్తి నీటి విడుదల

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు..

**ఉదయగిరి(గండిపాలెం), డిసెంబర్ 5 :**
ఉదయగిరి మండలంలోని గండిపాలెం జలాశయం నుండి సాగునీటి విడుదల కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి సతీమణి కాకర్ల ప్రవీణ కలిసి పాల్గొని గండిపాలెం రిజర్వాయర్ గేట్లను ఎత్తి రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వారి సతీమణి కాకర్ల ప్రవీణ దంపతులను గండిపాలెం ప్రాజెక్ట్ వద్దకు విచ్చేయగా, గండిపాలెం ప్రాజెక్ట్ వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ బయన్న, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలతో గ్రామ ప్రజలు ఉత్సాహంగా స్వాగతం తెలుపుతూ,వారిని ప్రాజెక్ట్ సమీపంలో గల శివాలయానికి తీసుకు వెళ్లి, అక్కడ శివాలయ పురోహితుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమలు, చీర%-%సారె సమర్పించి సంప్రదాయరీతిలో పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండాలని, రైతుల జీవితాలు అభివృద్ధి చెందాలని ఆశీర్వాదాల మధ్య, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ చేతుల మీదుగా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి గండిపాలెం రిజర్వాయర్ నుండి 8 వేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈ నీటి విడుదలతో ప్రాంతంలోని వ్యవసాయ భూములకు నీటి సరఫరా మెరుగై, రబీ పంటలకు నీటి కొరత లేకుండా ఉంటుందని అధికారులు, రైతులు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియాజ్, బొజ్జ నరసింహులు, జడ్పిటిసి నాగేంద్ర, సీనియర్ నాయకులు మాలకొండ రాయుడు, ఓబుల్ రెడ్డి, నల్లి పోగు రాజా, సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణను ఆశీర్వదిస్తున్న అర్చకులు



గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ, నాయకులు

# ఉదయగిరిని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి, డిసెంబర్ 5**
ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ఎంతో ఉత్సాహకరంగా, విజ్ఞానపూర్వకంగా జరిగింది. ఈ సమావేశానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాధాన్యతను ప్రత్యేకంగా ఉదహరిస్తూ విద్యార్థులకు విద్య అనేది జీవితాన్ని మార్చగలిగే విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. అందరూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకోవాలని, తాను కూడా విద్యనే నమ్ముకొని ఈ స్థాయికి ఎదగగలిగానని గుర్తు చేశారు. విద్య ద్వారా వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను వివరించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగాన్ని రాజకీయ ప్రభావాలకు దూరంగా ఉంచి, పూర్తిగా పారదర్శకంగా నాణ్యతపై దృష్టిపెట్టి అనేక పునరావిష్కరణలను అమలు చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం అత్యుత్తమ వనరులను అందుబాటులోకి తెచ్చి, నాణ్యమైన యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, షూ, బెల్ట్ మొదలైనవి కలిపిన పూర్తి విద్యా కిట్ అందించడం ద్వారా విద్యను మరింత సులభతరం చేసిందని చెప్పారు.అలాగే కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు తీసుకొచ్చిన "తల్లికి వందనం" పథకం ఒక గొప్ప నిర్ణయమని, ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థుల ఉన్నా ప్రతి విద్యార్థికి 15,000 రూపాయల చొప్పున నేరుగా తల్లి ఖాతాలో జమ అవుతున్నట్లు వివరించారు.ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువుకు ఎంతో తోడ్పడుతోందని, పిల్లలను పాఠశాలకు పంపే ప్రతి తల్లి ధైర్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, అభిమానులు, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్



శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణకు స్వాగతం పలుకుతున్న నాయకులు.
స్టాల్‌ను పరిశీలిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ

# పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్దవహించాలి

### మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం .. ఎంపిడివో శ్రీనివాసరావు ..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 5 :**
పిల్లలు చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్దవహించాలని మండలం అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం ఎల్ ఎన్ పేట మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్దుల మెరుగైన విద్యాప్రమాణాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.నిపుణ్ భారత్, బాల్య వివాహాలు నిరోధక సంబంధించి ప్రతిజ్ఞ చేశారు.విద్యార్దుల రోల్ ప్లే, టి ఎల్ ఎం,నో బ్యాగు డే మెటీరియల్ అందరి దృష్టిని ఆకర్షించింది.సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఇవో చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భవానీ శంకర్ పాణి గ్రాహి, సర్పంచ్ ముగడ.దివాకర్ నాయుడు, ఎం పి టి సి శిమ్మ. మోహన రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఓనామో పాణిగ్రాహి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లయన్.డా.ఎం.కె.మిశ్రో లక్ష్మీ నర్సు పేట సాయి రాం ట్రస్ట్ ఫౌండర్ విశ్రాంత హెచ్ ఎం ఎం.షణ్ముఖరావు, ఉపాధ్యాయులు ఎన్.రామరావు లక్ష్మణరావు ఉపేంద్ర సి.ఆర్.పి.అచ్యుతరావు గ్రామ పెద్దలు పి.సవర్రాజు,వి.ఫకీరు,సామంతల భద్రయ్య,ఇప్పిలి భద్రయ్య, కె.ఈశ్వర రావు,సచివాలయ ఉద్యోగులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రావు,నీలిమ,రోజా, అంగన్వాడీ కార్యకర్తలు ఆరుద్ర, విజయ లక్ష్మి సక్షం జిల్లా సభ్యులు తిరుపతి పాణిగ్రాహి ఆశా కార్యకర్త కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం. అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


మెగా పేరెంట్ టీచర్స్ డేలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు దమ్ము పెద్దయ్య

# మెగా పేరెంట్ టీచర్స్ డే

### తెలుగుదేశం నాయకులు దమ్ము పెద్దయ్య ..

**ఉదయగిరి(వరికుంటపాడు), డిసెంబర్ 5 :**
వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దమ్ము పెద్దయ్య పాల్గొన్నారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు దమ్ము పెద్దయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులతో మెగా పేరెంట్ టీచర్స్ ప్రోగ్రాం రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో పాఠశాలలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు కలిసి స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థుల భవిష్యత్తుపై వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల పట్ల చూపించాల్సిన శ్రద్ధ తదితర విషయాలు చర్చించడం జరుగుతుంది. అంతేకాకుండా విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొన్నటువంటి విద్యార్థులకు తెదేపా సీనియర్ నాయకులు దమ్ము ఉపాధ్యాయ చేతుల మీదుగా గిఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు టీచర్స్, పేరెంట్స్, సిబ్బంది, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# 14న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జయప్రదం చేద్దాం

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 5**
14న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జయప్రదం చేద్దాం అని రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ కార్యాలయంలో అధ్యక్షులు బి సి నాగరాజు అన్నారు. ఎమ్మిగనూరు మండల కేంద్రంలో ఏపీ ఎన్జీఓస్ కార్యాలయంలో రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ కార్యాలయంలో అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామి, ప్రభుత్వ దివ్యాంగుల సంక్షేమ శాఖ, కార్పోరేషన్ డైరెక్టర్ బి. రవి ప్రకాష్ రెడ్డి , జిల్లా దివ్యాంగుల ఏడి రయిస్ ఫాతిమా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లోని, వివిధ గ్రామాలు నుండి దివ్యాంగులందరూ భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ కార్యవర్గ కార్యదర్శి కె. ఈరన్న, కో-కన్వీనర్స్ ఎర్రిస్వామి, ముస్తాక్, నర్సింహులు, ఇసి సభ్యులు కె. హనుమంతు, జి. రాజు, రామదాసు, మల్లికార్జున, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ కార్యాలయంలో అధ్యక్షులు బి సి నాగరాజు

# విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

### ప్రధాన ఉపాధ్యాయుడు సీతారామాంజనేయులు..

**యాడికి, డిసెంబర్ 5:**
విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని అందువల్ల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్. మాజీ ఎంపీపీ రంగయ్య. పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలలకే పరిమితమైన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలను ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు ఆద్వర్యంలో మెగా పేరెంట్స్. టీచర్స్3.0 సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్య పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించడానికి ఇలాంటి సమావేశాలు ఎంతగానే దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలియజేశారు. విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏ రంగంలోనైనా గెలుపోటములు సహజమే అంటూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని అనుకున్న లక్ష్యాన్ని సాదించాలని పిలుపునిచ్చారు. చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందన్నారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వాన్ని పెంపొందించి సత్ప్రవర్తన కల్పించటానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.


కోన ఉప్పలపాడులో జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ రామలక్ష్మమ్మ

## మన డబ్బు, మన లెక్కపై అవగాహన ర్యాలీ

### సర్పంచ్ రామ లక్ష్మమ్మ..

**యాడికి, డిసెంబర్ 5 :**
యాడికి మండల పరిధి లోని కోన ఉప్పలపాడు గ్రామంలో శుక్రవారం వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ సిబ్బంది మన డబ్బు మన లెక్క కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రజలకు వీటిపై అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. మనడబ్బులు "మనలెక్కలు" కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి అవగాహన కలిగించారు. గ్రామ సంఘం, సంఘ సభ్యురాలకు మనడబ్బులు, మన లెక్కలు పైన అవగాహన ర్యాల నిర్వహించడం జరిగినది 10 సంఘాలకు ఒక ఈనారి ల చేత సంఘం ఏరాఎటు అయినప్పటి నుండి సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలు సభ్యుల వ్యక్తిగత జీవన ఉపాధి వివరాలు మొత్తం సంఘం సభ్యుల సమాచారము. సభ్యుల స్మార్ట్ ఫోన్ నందు అప్డేట్ నందు చూచుకొనుటకు అవకాశం కలుగును, చదువురాని వారికి %ఎశీఅఎవ% ద్వారా (%×ఎ=ూ%) వికీ అవకాశ్రం తమ్మ ఆర్థికలావాదేవిలు తెలుసుకొనే సదుపాయం ప్రభుత్వం %ాజు=ూ% సంస్థ కల్పంచడం జరిగినది. ఏమైనా సమాచారం తముగా వుండే తమ ఫోన్ నుండి "కంప్లైట్ గ్రివెన్ చేయవచ్చును. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మ. సీసీలు. అనీమీటర్లు, సంఘం సభ్యులు గ్రామంలో సంఘం సభ్యుయి, కార్యక్రమంలో పాల్యాన్నారు.


పల్స్ పోలియోపై సమావేశంలో వివరిస్తున్న తహసిల్దార్ ప్రతాపరెడ్డి

## 21న పల్స్ పోలియో

**యాడికి. డిసెంబర్ 5 :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈవీ దేవి ఆదేశాల ప్రకారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై శుక్రవారం ఎంపీడీవో సమావేశ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా తాసిల్దార్ ప్రతాప్ రెడ్డి. ఎంపీడీవో వీర్రాజు . డిప్యూటీ ఎంపీడీవో శశికళ. అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి పాల్గొన్నారు. పల్స్ పోలియో ఈనెల 21వ తేదీన నిర్వహించాలని అన్నారు. యాడికి మండలం నందు 50 గ్రామాల పోలింగ్ బూతులు రెండు ట్రాన్సిట్ పాయింట్లు రెండిట్లో ఒకటి రాయలచెరువు రైల్వే స్టేషన్ ఒకటి యాడికి బస్టాండ్ నందు ఒక మొబైల్ టీం గా విభజించామన్నారు. యాడికి మండలంలో 3009 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు టార్గెట్గా నిర్దేశించబడినది ఈనెల 21వ తేదీన 50 పోలింగ్ బూతుల నందు పిల్లలకు పోలియో చుక్కలు వేయిదురూ అలాగే 22 మరియు 23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి ఏవైనా మిస్ అయిన పిల్లలు ఉన్నచో ఇంటి దగ్గరే పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు మండలంలో ఉన్న 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లలు అందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించవలనని యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మండల ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రతాపరెడ్డి. ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీడీవో శశికళ. వైద్యులు సాయిసుమత్ రెడ్డి. సిబ్బంది జుబేదా. శ్రీనివాసులు. రాంప్రసాద్ గౌడ్. ఏఎన్ఎమ్ లు ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం .. జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్..

**గుత్తి, డిసెంబర్ 5:**
అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతోనే పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవులు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్లో భాగంగా గుత్తి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు బాలికల హైస్కూల్లో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యా వ్యవస్థను పటిష్ట పాఠశాలనికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి సంవత్సరం


విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఈశ్వర్, వెంకటశివుడు యాదవ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

పేరెంట్స్ , టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల ఎదుగుదలకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు అన్నారు. ఇలాంటి మీటింగ్లను ఏడాదిలో ఒకటి రెండు సార్లు మాత్రమే నిర్వహించడం తో సమస్య పరిష్కారం కాదని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రతి నెల రెండు నెలలకు ఒకసారి పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు విద్యాబోధనపై ఆరా తీయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించి విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రతి ఒక్కరు తమవంతుగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ,డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దిల్ కాసిన న్యాయవాది సోమశేఖర్ సీనియర్ నాయకులు సుంకన్న కోనంకి కృష్ణ ఎం కె చౌదరి చికెన్ సీనా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ రామకృష్ణ తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఈశ్వర్, వెంకటశివుడు యాదవ్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

# మోడల్ స్కూల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.. టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్. .

**గుత్తి, డిసెంబర్ 5:**
గుత్తి ఏపి మోడల్ స్కూల్‌కు వివిధ పథకాల కింద మంజూరైన 26 లక్షల రూపాయల నిధులతో నిర్మించి తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ శుక్రవారం భూమి పూజ చేశారు. ప్రభుత్వం పి ఎం ఎస్ నిధులు సాయంతో 11 లక్షలు రూపాయలతో ప్లే గ్రౌండ్ కు మరియు సర్వ శిక్ష అభియాన్ నిధులు సాయంతో 15 లక్షల రూపాయలతో ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ మరమ్మతులకు విడుదల చేసిన కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , గుమ్మనూరు ఈశ్వర్


మోడల్ స్కూల్ ఆవరణలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు


మోడల్ స్కూల్ ఆవరణలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు

హాజరై భూమి పూజ చేసి శిల ఫలకం ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ను రాష్ట్రంలోని విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలలు మోడల్ గురుకుల పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన నిధులను అందులో భాగంగానే దశాబ్దాల కాలంగా ప్లే గ్రౌండ్‌కు నోచుకోని ఏపీ మోడల్ స్కూల్ కు ప్లే గ్రౌండ్ నిర్మాణానికి 11 లక్షల రూపాయలు హాస్టల్ గదుల మరమ్మతులకు ఆధారంగా మరో 15 లక్షల రూపాయలు కేటాయించి మోడల్ స్కూల్లో సౌకర్యాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ టిడిపి నాయకులు ఎంకే చౌదరి చికెన్ సీన మాజీ వార్డు కౌన్సిలర్ సుంకన్న టిడిపి సీనియర్ నాయకులు కోనంకి కృష్ణ గుత్తి మండలం కూటమి నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువుపై అందరం దృష్టి సారిద్దాం

**పెద్దపప్పూరు, డిసెంబర్ 5:**
పిల్లల చదువులో ఉత్తీర్ణత సాధించాలంటే అటు అధ్యాపకులు, ఇటు తల్లిదండ్రులు దృష్టి సారించాలని పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్, ఎంపీడీవో రత్నాబాయి సూచించారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంకర ప్రసాద్ మాట్లాడుతూ తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నామని, పట్టుదలతో చదివితే మీలో ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి స్టూడెంట్ లకు ఆయన వివరించారు.
అనంతరం ఎంపీడీవో రత్న బాయ్ మాట్లాడుతూ తాము చదువుకున్నామా లేదా అన్న చందంగా తమ పిల్లల భవిష్యత్తు బాగుపడాలని మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలను పెట్టుకున్నారని వారి ఆశలను పట్టుదలతో చదివి ఉన్నత శ్రేణికి ఎదగాలని స్టూడెంట్ లకు ఆమె వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ పాల్గొన్న ఎంపీడీవో రత్నాబాయి


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

## విష జరాలపై అవగాహన కలిగించండి

### తాడిపత్రి మలేరియా సభ్యులు అధికారి శ్రీనివాసులు..

**యాడికి, డిసెంబర్ 5 :**
జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశం ప్రకారము ఫ్రైడే డ్రైడే సందర్భంగా చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు భోగసముద్రం 1 సచివాలయము. వెంకటాంపల్లె సచివాలయంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో తొట్లను పరిశీలించాలన్నారు. మురికాలు పరిశీలించి అక్కడ లార్వా ఉన్నాయి గమనించి అబౌట్ స్ప్రే చేయించారు. రెండు గ్రామాల ప్రజలకు ఫ్రైడే ఫ్రైడే గురించి వివరించడం జరిగినది విష జ్వరాలు రాకుండా ప్రజలకు అవగాహన కలిగించారు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వివరించారు. వెంకట పల్లి మండల ప్రాథమిక పాఠశాల నందు పేరెంట్స్ మీటింగ్ నందు పాల్గొని అక్కడికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు డ్రై డే ఫ్రైడే , వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసి అంగన్వాడి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు పిల్లలకు పౌష్టికాహారము అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఏఎన్ఎం శాంతమ్మ మెయిల్ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ ఎంఎల్ హెచ్ పి గౌతమి ఆశా కార్యకర్త కృష్ణవేణి పాల్గొన్నారు.


చుక్కలూరు పిహెచ్సి పరిధిలోని గ్రామాలలో పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్న తాడిపత్రి మలేరియా సభ్యులకు అధికారి శ్రీనివాసులు

## ఏపీ మోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0

### రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు ..

**తాడిపత్రి, డిసెంబర్ 5:**
స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 నిర్వహించారు. మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యల్లన్నగారి రామాంజనేయులు మాట్లాడుతూ చిన్నారుల విధి, విధానాలు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై విలువైన సూచనలు అందించారు. చదువుకునే పిల్లలకు ఇంటిలో ఎంతమంది ఉంటే అంత మందికి 15000 రూపాయలు చొప్పున డబ్బులు కూటమి ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందని, పాఠశాలలు ప్రారంభంలోనే విద్యార్థులకు చక్కటి యూనిఫామ్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని, చదువుకోవడానికి పాఠ్య పుస్తకాలను అంద జేస్తుందని, అలాగే ఆయా పాఠశాలలందు మౌలిక సదుపాయాలు సమకూరుస్తోందని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కగా చదువుకొని ముందుకెళ్లాలని, తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులే విద్యార్థులకు శిక్షణ ఇస్తారు కాబట్టి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించటం వల్ల శారీరకంగా, మానసికంగా, ఎంతో దృఢంగా తయారవుతరని, వాటి వల్ల భవిష్యత్తులో క్రీడలు మీకు ఎంతో సహాయకారిగా ఉంటాయన్నారు.
తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అలవాట్లపై , చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. బాల్య వివాహాల నివారణపై తల్లిదండ్రులతో కలిసి ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఒక మంచి సందేశాన్ని అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఎల్లప్పుడూ మనకు అండగా నిలుస్తారని డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు హామీ ఇచ్చారు. స్కూల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు రామాంజనేయులు


విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు

# చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు

### సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర రైతు పండించిన పంటకు ఇవ్వలేరా.. అరటి రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం .. రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి కుటుంబ సభ్యులకు ఓదార్పు, అండగా ఉంటామని భరోసా.. వైకాపా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.. వెల్లుట్లలతో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్..

**తాడిపత్రి, డిసెంబర్ 5 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇస్తున్న ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో, పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైకాపా నేతలు వెల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై, అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుంచి 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో రైతుల వలసలు, ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ అలాంటి పరిస్థితి వస్తోందని తాము హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరాయని ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని


నాగ లింగం భౌతికాయానికి నివాళులు అర్పిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి


నాగ లింగం అంత్యక్రియల్లో పాల్గొన్న అనంత వెంకటరామిరెడ్డి

తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

**రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి..**
ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు.

# తపాల సేవలను సద్వినియోగం చేసుకోండి.

### మృతునికి కుటుంబానికి 5.57 లక్షల బీమా చెక్ పంపిణీ..

**రొళ్ల, డిసెంబర్ 5 :**
గ్రామీణ ప్రాంతంలోని ఖాతాదారులు పోస్టఫిస్ ద్వారా అందించే తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీ నరసింహస్వామి కమ్యూనిటీ భవనంలో శుక్రవారం రొళ్ల,అగళి తపాల శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో అందించే పి.ఎల్.ఐ, ఆర్.పి.ఎల్.ఐ భీమా పై ప్రజలకు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.వాటిని సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. అనంతరం గత ఏడాది జనవరి నెలలో విద్యుత్ ఘాతానికి గురైన లైన్మెన్ శివకుమార్ భార్య మాలతికి ఆర్.పి.ఎల్.ఐ ద్వారా చెల్లించిన ప్రీమియంకు సంబంధించి రూ.5.57.646 మెగా చెక్కును పోస్టల్ సూపర్డెంట్ తన సిబ్బంది ద్వారా ఆమెకు అందజేశారు.ఈ కార్యక్రములో రొళ్ల,అగళి,గుడిబండ ఏబీఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పోస్టల్ సూపరింటెండెంట్ విజయకుమార్


బాధితురాలికి బీమా చెక్కు అందిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ విజయకుమార్

# వైకాపా నుంచి టీడీపిలో చేరిక

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల..

**రొళ్ల, డిసెంబర్ 5 :**
మండలం లోని కొడాగార్లగుట్ట గ్రామానికి చెందిన 9 మంది వైకాపా కార్యకర్తలు శుక్రవారం మడకశిర పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సమిష్టిగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, కో క్లస్టర్ ఇంచార్జ్ మారుతి, పంచాయతీ అధ్యక్షులు దొడ్డరప్ప, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్నమార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ

# చదువే విద్యార్థులకు ఆస్తి

### పిల్లల చదువులకు తల్లిదండ్రుల తోడ్పాటు..

**రొళ్ల, డిసెంబర్ 5 :**
నేటి సమాజంలో పిల్లలకు చదువే ఆస్తి అని వారి చదువులకు తల్లిదండ్రులు తోడ్పాటునందించాలని తహసీల్దార్ షేక్షావలి,ఎం ఇ ఓ శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జి %ఎస్% ఈరన్న, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ పేర్కొన్నారు. మండలంలోని అలుపనపల్లి యం.రాయపురం,రొళ్ళ, రత్నగిరి,బి.జి హళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కస్తూరి బా గాంధీ పాఠశాల మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆత్మీయ మెగా పేరెంట్ 3.0 ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పాఠశాల చైర్మెన్ లు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతోనే విద్యను అలవర్చుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు తెలిపారు శుక్రవారం కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పాఠశాల తల్లిదండ్రుల విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మ,మడకశిర మార్కెట్ యార్డ్ చెర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి తెదేపా కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ, సింగల్ విండో డైరెక్టర్ భరత్,క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, మండల తెలుగు యువత అధ్యక్షులు యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్,మీ సేవా వెంకటేష్,ప్రిన్సిపాల్ మైలారప్ప, మున్వర్ జాన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలని అప్పుడే సమాజంలో ఒక గుర్తింపు కలుగుతుందని వారు తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులకు చేపట్టిన వివిధ ఆటపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎం ఇ ఓ శ్రీధర్



విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్. పాఠశాలలో అతిథులను సన్మానించిన ఉపాధ్యాయులు


కనేకల్లో ధ్వంసమయిన రాజశేఖర్ రెడ్డి విగ్రహం

# వైయస్సార్ విగ్రహం ధ్వంసం

### పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ నాయకుల ధర్నా

**కనేకల్, డిసెంబర్ 5:**
కనేకల్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కుడి చెయ్యిని ఒక వ్యక్తి శు క్రవారం ధ్వంసం చేశాడు. విగ్రహం ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకున్న వైసిపి నాయకులు ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా అద్భుతమైన పరిపాలన అందించిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వంశం చేసినందుకు ఆ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వైసీపీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. మీరు కొట్టిన విగ్రహం స్థానంలో మరో నూతన విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలని లేనిపక్షంలో ధర్నాలు ఉధృతం చేస్తామని వారు పిలుపునిచ్చారు. ఏదైనా రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా చేయాలని ఇలా విగ్రహాలపై కక్ష తీర్చుకోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. శనివారం జరగబోయే ధర్నాకు ప్రజలందరూ సహకరించి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలేకుర్తి ఉషారాణి మరెంపల్లి మారన్న, చంద్రశేఖర్ రెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.


విగ్రహం చెయ్యి విరగ్గొట్టిన వ్యక్తి

# ఘనంగా మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

### జడ్పిటిసి ఉమేష్..

**అగళి, డిసెంబర్ 5 :**
స్థానిక ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ విజయకుమారి, ఎస్ ఓ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఉమేష్,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ ఎంపీడీఓ రెడ్డి ప్రకాష్, ఏవో రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును తరగతి గది నుంచే మార్చాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమని రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తు కోసం అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్నారని కొనియాడారు.మండల అధికారులు కేజీబీవీ విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన లెర్నింగ్ టూల్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ విద్య కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు విద్యార్థులకు వరం లాంటివన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, తల్లిదండ్రులు వారి భవిష్యత్తు తీర్చిదిద్దడానికి సహకరించాలని అధికారులు సూచించారు.కేజీబీవీ ఎస్ ఓ నాగరత్నమ్మ పాఠశాలకు చెందిన నివేదికలు సమావేశంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు



కేజీబీవీలో లెర్నింగ్ టూల్స్ ను పరిశీలిస్తున్న ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు. ఆదర్శ పాఠశాలలో లర్నింగ్ టూల్స్ ను పరిశీలిస్తున్న నాయకులు అధికారులు



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్. పరీక్షలు చేయించుకుంటున్న దృశ్యం ఎస్పీ విక్రాంత్ పాటిల్ పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

### ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

# హోంగార్డుల సంక్షేమమే ముఖ్యం

**ఆదోని డిసెంబర్ 5:**
హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. 63 వ హోంగార్డ్ రైజింగ్ డే సందర్భంగా భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ హోంగార్డులకు, హోంగార్డు కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించామన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈ సి జి, 2%ఎ జంఎ%, కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. వైద్యుల బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. కర్నూలు అమీలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ క్రింద వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ట్రూట్ టైఫస్ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమీలియో హాస్పిటల్ వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ గారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ ప్రవంతి , అమీలియో హాస్పిటల్ డాక్టర్లు, హోంగార్డు ఆర్ ఐ పోతలరాజు , జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ అపర్ణ. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలు మెడల్ అందిస్తున్న దృశ్యం

# మధ్యాహ్నం భోజనంపై తల్లిదండ్రులు, విద్యార్థుల ఆగ్రహం

**అమరాపురం. డిసెంబర్ 5:**
మండల పరిధిలో గౌడనకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో మధ్యాహ్న భోజనం పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం .చేశారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పలుపాఠశాలపై చర్చించారు. అనంతరం వంటఏజెన్సీలు మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండదం లేదని విద్యార్థులకు ఉడకని ఉడకని అన్నం, సాంబార్ వడ్డిస్తున్నారని దీనికి ప్రశ్నిస్తే గౌడలకు వస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వాగ్వివాదం చేశారు. వంట ఏజెన్సీ .వంట సక్రమంగా వండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. వీరికి విద్యార్థులతోడు తల్లిదండ్రులకు అప్పడంతో కొద్దిసేపు సమావేశం రసాభాసగా మారింది. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 15 రోజులు సక్రమంగా వంట వండి పెట్టాలని ఏజెన్సీకి సూచించారు, అప్పటికి మధ్యాహ్న భోజనం లో మార్పు రాకపోతే వారిని మారుస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వంట ఏజెన్సీలతో మాట్లాడుతున్న దృశ్యం.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సమావేశం

**అమరాపురం, డిసెంబర్ 5:**
మండలంలో ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ఏ.పీ. మోడల్ కేజీబీవీ, డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధి చేయడానికి తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర వెంకటేశ్వర్లు కే.జీ.బీ.వీ జానకి , డాక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అప్పన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయా పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థుల ప్రగతి కి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని కోరారు. ప్రతి విద్యార్థి రాయడం ,చదవడం కచ్చితంగా చూడాలని సూచించారు. . అదేవిధంగా సమస్యలు ఉంటే కలిసిమెలిసి చర్చించాలని వాటిని అప్పుడే పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌడనకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర . తల్లిదండ్రులు..



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర . హాజరైన విద్యార్థులు

# పుష్ప -2 విడుదలకు ఏడాది



ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్విమల్ థియేటర్‌లో పుష్ప-2 టికెట్ల రగడఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తలొద్దు




త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అఖండ-2 కు ఓవర్సీస్‌లో థియేటర్స్ డోర్స్ క్లోజ్

అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్ అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్ లో అఖండ 2 కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయించారు.చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్టిబ్యూటర్లకు ఈ వారం దొరకవు. ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' మరియు 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి. ఇప్పుడు ఆ స్క్రీన్స్ లో కొన్ని షోస్ అయిన తిరిగి అఖండ 2 కు కేటాయించడం అనేది డిస్టిబ్యూటర్స్ కు కష్టతరమైన పని అవుతుంది. అక్కడి డిస్టిబ్యూటర్స్ సజావుగా విడుదల చేయాలనుకుంటే సినిమాను ఒక వారం వాయిదా వేయాలి. వారికీ అదే బెస్ట్ ఛాయిస్ గా కనిపిస్తోంది. ఒకేవేళ ఓవర్సీస్ ను కాదనిఇండియా వారీగా రిలీజ్ చేస్తారా అంటే అది అసలు జరగని పని. సో ఇప్పుడు మేకర్స్ కు ఉన్న బెస్ట్ డేట్ అంటే డిసెంబర్ 12. ఆ డేట్ మిస్ అయితే డిసెంబర్ 19 నుండి 'అవతార్: ÷ర్ అండ్ యాష్' థియేటర్లలోకి వస్తుంది. అప్పుడు అఖండ 2కి ఓవరీస్ లో తగిన స్క్రీన్‌లను పొందడం పంపిణీదారులకు కష్టమైన పని అవుతుంది.




# అవతార్ 3లో వారణాసి సీన్



'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది. .

# తేరే ఇష్క్‌మే తెలుగు ట్రైలర్ విడుదల



కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# జపాన్‌లో బాహుబలి ప్రదర్శన



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.